# 5

# గెత్సేమనే

## మత్తయి 26:36-46; మార్కు 14:32-42; లూకా 22:39-46; యోహాను 18:1

*"అంతట యేసు వారితోకూడ గెత్సేమనే అనబడిన చోటికి వచ్చి ..."*
*(మత్తయి 26:36).*

సిలువ యొద్దకు వెళ్ళుటకు ముందు, మనకొరకు యేసు చేయబోవు బలియాగము గురించి ప్రార్థించుటకు యెరూషలేమునకు దగ్గరలో ఉన్న గెత్సేమనే తోటకు వెళ్ళాడు. "గెత్సేమనే" అనగా "నూనెగానుగ" అని సామాన్య అర్థం. ఈ తోట, యెరూషలేమునుండి ప్రవహించు వాగు దగ్గర ఉన్న ఒలీవ కొండమీద ఉంది. యేసు యెరూషలేములో ఉన్నప్పుడు అది ఆయనకు "ప్రార్థనా స్థలం" (యోహాను 18:1, 2). ఆయన కాలములోని ఈ కథ చాలా తీవ్రమైనది, అమూల్యమైనది, గంభీరమైనది, మరియు వెలకట్టలేనిది!

*ప్రార్థన చేయు ఒక సమయం!* అది ఒక దీర్ఘ రాత్రి, మరియు శుక్రవారము వేదనతో కూడిన దీర్ఘ పగలు కాబోతుంది. ఆయన ఎనిమిదిమంది అపొస్తలులను ద్వారం దగ్గర వదిలి, పేతురు, యాకోబు మరియు యోహానులతో తోట లోపలకు వెళ్ళాడు. ఆయన ఈ ముగ్గుర్ని "మెలకువగా ఉండి ప్రార్థనచేయుడి" అను ఆజ్ఞతో అక్కడ వదిలి ఆయన ఒంటరిగా వెళ్ళాడు (మత్తయి 26:41; మార్కు 14:38).

ఆయన "సమయము" వచ్చినదని యేసుకు పూర్తిగా తెలుసు. ఈ సమయము కొరకు ఆయన అలంకారయుక్తమైన పదము "పాత్ర" (చూడు మత్తయి 26:39; మార్కు 14:36; లూకా 22:42). ఆ "పాత్ర" ఏమైయుంది? నిత్యత్వమును గూర్చిన యుద్ధము దేవుడు మరియు సాతాను మధ్య జరిగింది. విజయము పొందినవారు సమస్తమును తీసుకొందురు. మానవత్వము మేకులతో బిగించబడియున్నది. సాతానును, పాపమును, మరణమును మరియు నరకమును జయించుటకు యేసు పోరాడినాడు ... ఒంటరిగా! సిలువ మీద ఆయన బిగ్గరగా, "నా దేవా, నా దేవా, నన్నెందుకు చెయ్యి విడిచితివి?" అని కేక వేయ బోవుచున్నారు (మత్తయి 27:46; మార్కు 15:34). (1) దేవుడు దేనిని అసహ్యించుకొనునో దానిగా అగుటకు వెళ్ళుతున్నాడు – పాపముగా. (2) దైవికమైన నిత్య కోపము ఆయనపై కుమ్మరించబడబోవుచున్నది. (3) నిత్యత్వములో ఒకే ఒక్కసారి, తండ్రియైన దేవుడు మరియు క్రీస్తు విడిపోవుచున్నారు. భయంకరములలో భయంకరమైనది! అయినప్పటికి, మానవ జాతిని రక్షించే ఈ ఏర్పాటునుండి యేసు

తొలగిపోవాలని కోరుకొనలేదు. ఆయన యొక్క మానవత్వమునందు ఆయన ఎప్పుడూ గర్వంగా ప్రవర్తించలేదు.

ఆయనను అప్పగించే దానిని గూర్చియే ముందుగానే ప్రవచించాడు. ఆయన ఎంత నిరుత్సాహపడ్డాడో, నొచ్చుకొన్నాడో, తిరస్కరించబడ్డాడో! యూదా ఆయనను అప్పగించును; పేతురు ఆయనను ఎరుగనననును. పండ్రెండుమంది అపొస్తలులలో ఒకే ఒక్కడు (యోహాను) మాత్రమే సిలువయొద్ద ఉండును. ఇశ్రాయేలీయులు, దేవుడు ఎన్నుకొన్న ప్రజలు, ఒక సాధారణ నేరస్తుని (బర్నబా)కి అనుకూలంగా ఆయనను తిరస్కరించుదురు.

క్రీస్తు యొక్క ప్రభావితమైన పరిచర్య ప్రార్థన. యేసుకే ప్రార్థన అవసరమైతే, మనకు ఎంత అవసరం? పేతురు, యాకోబు మరియు యోహానులను తనతో గమనించుటకు ఆహ్వానించాడు – కాని వారు నిద్రపోయారు. ఆయన మోకరించారు మరియు ముఖము క్రిందకు వాల్చాడు. ఆయన ప్రార్థన చేయుచుండగా, దేవునికి ఆయన యొక్క విన్నపములలో ఆయన చాల మరియు చాల శక్తి కలవాడయ్యాడు.

కోరుకున్న ప్రతిదానిని అనుగ్రహించుటకు ప్రార్థన ఒక గ్యారంటి కాదు. మన ప్రార్థనలన్నీ ఎల్లప్పుడు దేవుని చిత్తము క్రిందనే ఉండును. దేవుడు అసాధ్యములకు దేవుడని యేసు దేవునికి గుర్తు చేసాడు!

నిత్యత్వ నిర్ణయములు ప్రార్థనలోనే చేయబడును. ప్రార్థన వారిని స్థిపరుచునంతవరకు యింకేవి స్థిరపరచబడవు. దేవుడు కోరిన బలియాగమునకు యేసు ప్రార్థనలో దేవుని హృదయమును పొందుటకు పోరాడాడు. ఆయన చేసిన ప్రార్థన ఎన్నటికినీ ప్రార్థించని కష్టమైన ప్రార్థనలలోకంటె కష్టమైనది. అది క్రీస్తు జీవితంలో "అతి పరిశుద్ధమైనది." ఈ ప్రార్థనల ద్వారా ఆయన చివరి బోధలు ఇవ్వబడినవి.

యేసు యొక్క ప్రార్థనకు దేవుడు వెంటనే జవాబిచ్చాడు. ఒక దూత ఆయనను బలపరచుటకు వచ్చింది (లూకా 22:43). ఒక దూత? *ఒకటి?* మగ్దలేనే మరియ మరియు ఖాళి సమాధియొద్ద స్త్రీల వద్దకు దేవుడు ఇద్దరు దూతలను పంపాడు (లూకా 24:1–10; యోహాను 20:11, 12). యేసు పన్నెండు సేనల దూతలను పిలచియుండవచ్చు (మత్తయి 26:53), కాని ఆయన *ఒకనిని* పొందాడు? మానవత్వ బాధ్యతకు అసాధారణమైన అద్భుతకార్యము బదులుకానేరదు. యేసు కంటె ఎక్కువగా ఏ మనుష్యునికి తెలియదు, "... ఆత్మ సిద్ధమే, గాని శరీరము బలహీనము' ' (మత్తయి 26:41; మార్కు 14:38). మానవత్వమునందు మాత్రమే పాపపు మనిషి రక్షింపబడును. యేసు, ఒక మనిషిగా, ఏ మనుష్యుడు చేయలేని దానిని చేసాడు: "శరీరధారియైయున్న దినములలో మహా రోదనముతోను కన్నీళ్లతోను, తన్ను మరణమునుండి రక్షింపగలవానికి ప్రార్థనలను యాచనలను సమర్పించి, భయభక్తులు కలిగి యున్నందున ఆయన అంగీకరింపబడెను" (హెబ్రీయులకు 5:7).

సిలువ కూడా గెత్సేమనే అంతటి ఆసక్తిని కలిగియుండలేదు. లేఖనములో యేసు దేవునిని "అబ్బా" (అరమిక్‌లో "తండ్రి" అనుదానికి సమానము) అని పిలచిన ఒకే సమయము ఈ గెత్సేమనే తోటలోనే (మార్కు 14:36). గెత్సేమనే తోటలో యేసు

దాగుకొనలేదు, పారిపోలేదు, లేదా పోరాడలేదు ... ఆయన ప్రార్థించాడు.

*నిర్ణయించుకొనే ఒక సమయం!* యేసుకు ధైర్యం చాలలేదని విమర్శకులు అంటారు – పిరికితనం కూడా. యేసు సంపూర్ణంగా ఏమైయున్నాడో దానికి ఇది విరుద్ధం! యేసు పిరికివాడు కాదు. ఆయన మరణమును గూర్చి బాధ పడలేదు లేదా సిలువను గూర్చి భయపడలేదు. సిలువను దూరపరచమని దేవునిని ఆయన అడగటములేదు. ఈ సిలువ దేవుని యొక్క నిత్యమైన ఉద్దేశము. దైవికమైన దేవుని కుమారుడుగా, మన పాపముల కొరకైన సంపూర్ణ బలిగా ఉండుటకు ఆయన ఇష్టపడ్డాడు; అయినప్పటికి, ఒక మనిషిగా, మరొక మార్గం కొరకు ఆయన వేచియున్నాడు. సిలువ రహస్యములో ఇది ఒక భాగము.

దేవుని చిత్తమునకు తనను సమర్పించుకొను పోరాటంలో, గొల్గొతాకు[1] చేరక ముందే, గెత్సేమనేలో జయించాడు, ఈ తోటయందు దేవుడు కాదు అని చెప్పాడు మరియు యేసు అవును అని చెప్పాడు. యేసు దైవికమైన తీర్పును మరియు పాపము అనుభవించవలసిన శిక్షను ఆయన అంగీకరించాడు. "ఇది ముగించబడినది!" అని సిలువ మీద చెప్పాడు, కాని దేవుని ప్రణాళికకు సమర్పించుకొనుట గెత్సేమనే తోట లోనే నిర్ణయం తీసుకొన్నాడు. యేసు తన ఆత్మను తోటలోనే ఇచ్చేసాడు మరియు ఆయన శరీరమును సిలువమీద సమర్పించాడు.

ఆటలలో, సిద్ధపడడంద్వారా, నిర్ణయం, మరియు సమర్పణల ద్వారా ఆటను గెలువవచ్చును. యేసు గెత్సేమనే తోటలో యుద్ధమును గెలిచాడు. *సిలువకు ముందే ఒక గొప్ప నిర్ణయము తీసుకో. నీవు చేయుదానిని నిర్ణయించుకొనుటకు, నీవు సిలువపై ఉంచబడు సమయంవరకు వేచియుండకు.*

*బాధలున్న ఒక సమయం!* కల్వరి యొద్ద కంటే గెత్సేమనే తోటలోనే ఖచ్చితముగా ఎక్కువ వేదన ఉండియుంటుంది. యేసు శ్రమపొందినట్లు ఏ ఒక్క మనుష్యుడు పొందలేదు. సిలువ మీద కంటే గెత్సేమనే తోటలోని శ్రమలను లేఖనములు ఎక్కువగా చెప్పుచున్నవి.

తీవ్రమైన ఒత్తిడివలన, "చెమట రక్త బిందువులవలె ఆయెను" (లూకా 22:44). ఆయన మరణమువరకు వేదనలో ఉన్నాడు. ఆయన చెమట రక్తపు బిందువులాగ పడినది. అలాంటిది ఒక అరుదైన విశిష్టమైన సంఘటన (hematidrosis లేదా hemohidrosis అని పిలువబడినది). ఆయన ఈ విధముగా ఒకసారి కాదు, మూడుసార్లు ప్రార్థించాడు! "నీ చిత్తమైతే ఈ పాత్రను నాయొద్దనుండి తొలగించుము" అని ఆయన ప్రార్థించాడు. ఆయన విమర్శకులు అన్నది నిజమే: "వీడు ఇతరులను రక్షించెను, తన్ను తానే రక్షించుకోలేడు" (మత్తయి 27:42; మార్కు 15:31; చూడు లూకా 23:35). యేసు ప్రార్థనకు దేవుడు బదులివ్వలేదు! ఆయన యేసును హానిచేయకుండా విడిచిపెట్టలేదు. కాని ఆయన మనలను రక్షించాడు! యేసు తనను రక్షించుకో లేక పోయాడు మరియు ఇప్పటికి ఆయన మన రక్షకుడైయున్నాడు. *సిలువ తప్ప మరొక మార్గము లేదు!*

ఈ దేవుడు–విడిచిపెట్టిన కుమారుడు క్రైస్తవుల విశ్వాసమునకు కేంద్రబిందువు.

సిలువ మీద యేసు అనుభవించిన శరీరక బాధలను తక్కువ చేయవద్దు. అది భరించలేనిది! ఎలాగైనా, ఆయన శ్రమపొందిన సిలువ మీద ఆయనకు "రక్తపు చెమట" కలుగలేదు. గెత్సేమనే తోటలో కలిగినది. ఆయనకు బలమునిచ్చుటకు దేవుడు ఒక దూతను తోటలోనికి పంపించాడు (లూకా 22:43). ఒక్క దూత కూడ సిలువయొద్దకు పంపబడలేదు.

*సిలువే ...*
*తప్ప మరొక మార్గం లేదు!*

---

సూచన

[1]"గొల్గొతను" (చూడు యోహాను 19:17) "కల్వరి" అని పిలువబడింది (లూకా 23:33; KJV), లాటిన్ పదమునకు (*Calvaria*) "కపాలం" అని అర్థం.